01ATP28F_01ATP28F.qxd 28-07-2023 PM 11:49 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 29 జూలై 2023 పేజీలు : 04


# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**






వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఎం.గౌతమి, ఎస్పి శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్

**అనంతపురం కలెక్టరేట్, జూలై 28 ప్రభాతవార్త**

తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి శు క్రవారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్రంలో వర్షాలు, నదుల్లో వరద ప్రవాహం, సహాయ పునరావాసం కార్యక్రమాలపై వివిధ జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎస్పిలతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు.

అనంతపురం కలెక్టరేట్‌లోని విసి హాల్ నుండి వీడియోకాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా ఎస్పి శ్రీనివాసరావు, ఇన్‌చార్జ్ జాయింట్ కలెక్టర్ గాయత్రిదేవి, ట్రైనీ కలెక్టర్ కుషాల్‌జైన్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణ ంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాల నేపథ్యంలో ఆర్అండ్‌బి, ఫైర్, విద్యుత్, వ్యవసాయశాఖ, పశుసంవర్ధకశాఖ, ఇరిగేషన్, తదితర శాఖల అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుండాలని ఆదేశించారు. వర్షాల అనంతరం విష జ్వరాలు ప్రబలే అవకాశం వుందని, వైద్యఆరోగ్యశాఖ అధికారులు ఈ విషయమై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులు నిరంతరం జాగ్రత్తగా వుండి వర్షాలు, వాతావరణం విషయమై ఎప్పటికప్పుడు సమాచారం తెలియచేయాలన్నారు. ప్రజలకు తాగునీటి విషయమై ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో శానిటేషన్ కార్యక్రమాలు విరివిగా చేపట్టాలని, దోమలు ప్రబలకుండా చూడాలన్నారు. భారీ వర్షాల కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం వున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా వుండాలన్నారు. ఈ సమావేశంలో పిఆర్ ఎస్ఇ భాగ్యరాజ్, ఆర్డీఓ మధుసూదన్, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, జిల్లా ఉద్యానశాఖ అధికారి రఘునాథరెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ యుగంధర్, ఫిషరీస్ డిడి శాంతి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ ద్రోహి చంద్రబాబునాయుడు

**- కరువు, చంద్రబాబు కవల పిల్లలు - గంజాయి సరఫరా దారులు టీడీపీ నేతలే - రాష్ట్ర మంత్రి రోజా విమర్శలు**




రెస్టారెంట్ ప్రారంభ కార్యక్రమంలో మంత్రి రోజా, ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, జులై 28 ప్రభాతవార్త**

రాయలసీమలో పుట్టి రాయలసీమ నుంచి సీఎంగా ఎన్నికై రాయలసీమ ప్రాంతానికి చంద్రబాబునాయుడు చేసింది శూన్యమని, రాయలసీమ ద్రోహిగా చంద్రబాబునాయుడు చరిత్రలో నిలిచిపోతారని రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి ఆర్‌కె.రోజా విమర్శించారు. అనంతపురం నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓ ప్రైవేట్ రెస్టారెంట్ ప్రారంభ కార్యక్రమంలో మంత్రి ఆర్‌కె రోజా, స్థానిక ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డితోకలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి రోజా విలేకర్లతో మాట్లాడుతూ.. రాయలసీమకు నిజమైన ద్రోహి చంద్రబాబు అని అలాంటి వ్యక్తి సీఎం జగన్‌ను రాయలసీమ ద్రోహి అని విమర్శించే అర్హత లేదని విమర్శించారు. రాయలసీమ ప్రజల పట్ల చంద్రబాబు నాయుడు కక్ష కట్టారని, అనంతపురం, కర్నూలు జిల్లాలతోపాటు తన సొంత నియోజకవర్గం కుప్పానికి కూడా సాగు నీటి విషయంలో చంద్రబాబునాయుడు చేసింది సున్నా అని విమర్శించారు. దివంగత నేత వైఎస్ఆర్ జలయజ్ఞం కార్యక్రమం ద్వారా ప్రాజెక్టులను ప్రారంభించి అర్ధాంతరంగా మృతి చెందితే ఆయన సమకాలికుడైన చంద్రబాబునాయుడు ఆయా ప్రాజక్టులు ఏ ఒక్కటి ముందుకు తీసుకెళ్లలేదని విమర్శించారు. కేవలం తనకు ఆదాయం వచ్చే, లబ్ది చేకూరే ప్రాజెక్టులను హడావుడి చేసి దోచుకున్నాడే తప్పా చిత్తశుద్ధితో వాటిని పూర్తి చేసేందుకు ప్రయత్నం చేయలేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టాల్సిన పోలవరం ప్రాజెక్టును కూడా తన కమీషన్ల కోసం నామినేటెడ్ పద్ధతిలో తన సన్నిహితులకు కట్టబెట్టారని విమర్శించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ఏ ప్రాజెక్టులు ప్రారంభించారో ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆయా ప్రాజెక్టులన్ని పూర్తి చేస్తారని స్పష్టం చేశారు. చంద్రబాబునాయుడు పాలనలో రైతులకు చేసిందేమీ లేదని రెయిన్ గన్‌ల పేరిట దోచుకు తిన్నాడని ఆరోపించారు. నేడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆర్‌బికెలను ఏర్పాటు చేసి రైతులకు అందుబాటులో ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలను అందుబాటులో ఉంచి రైతు ప్రభుత్వంగా అండగా నిలుస్తున్నారన్నారు. పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో అమ్మాయిలు మిస్సింగ్ అయ్యారని చెబుతున్నారని, అసలు పవన్ కళ్యాణ్ వల్ల ఎంత మంది అమ్మాయిలు మిస్సయ్యారో గణాంకాలు తీయాలని ఎద్దేవా చేశారు. ఒక ఆడ పిల్ల తండ్రిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడ పిల్లల రక్షణ కోసం గౌరవం కోసం, సాధికారికత కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో గంజాయిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉక్కుపాదంతో అణచి వేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో గంజాయి సరఫరా దారులు, అమ్మకం దారులు ఎవరైనా ఉన్నారా అంటే అది టీడీపీనేతలే అని అనేక కేసుల్లో టీడీపీ నేతలు పట్టుబడటమే ఇందుకు నిదర్శనం అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రెస్టారెంట్ నిర్వాహకులతోపాటు పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి జగన్మాయ కమ్మేసింది..!

**-నిధులు కేంద్రానివైతే..అన్నింటా ఫోటోలు, స్టిక్కర్లు జగన్‌వే కనిపిస్తున్నాయి -బీజేపీ మహిళా మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మిప్రసన్న**

**-చిన్నముష్టూరులో రైతులతో మాటామంతి, అంగన్‌వాడీ కేంద్రం సందర్శన -ఉరవకొండ ఆసుపత్రి పరిశీలన, మోడీ ఫోటో లేకపోవడంపై అసహనం**



బాలింతతో మాట్లాడుతున్న బీజేపీ మహిళా మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మిప్రసన్న, కర్నాటక రాష్ట్ర ఉపాధ్యక్షులు శివకృష్ణ తదితరులు

**ఉరవకొండ, జూలై 28 ప్రభాతవార్త**

రాష్ట్రానికి జగన్మాయ కమ్మేసిందని కేంద్రం నిధుల ద్వారా నడుస్తున్న పథకాలకు కూడా రాష్ట్ర ముఖ్యమ ంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తన ఫోటోలు, స్టిక్కర్లు వేసుకొని ప్రచారం చేసుకొంటున్నారని బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చ ప్రధాన కార్యదర్శి లక్ష్మిప్రసన్న అన్నారు. ప్రవాస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం ఆమె కర్నాటక రాష్ట్ర మహిళా మోర్చ ఉపాధ్యక్షులు శివకృష్ణ, అనంతపురం జిల్లా అధ్యక్షులు చంద్రకళ రాయల్ తదితర ఇతర నాయకులు, బీజేపీ నాయకులుతో కలిసి మండల పరిధిలోని చిన్నముష్టూరులో గ్రామంలో రైతులతో మాటామంతి నిర్వహించి రైతాంగ శ్రేయస్సు కోసం కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించి అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడ వసతులు, పిల్లలు, బాలింతలు, కిశోర బాలికలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం ఉరవకొండ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిని సందర్శించిన బృందం వైద్యాధికారి డాక్టర్ ఎల్లోజి, వైద్యులు డాక్టర్ శైలజ, కుముద, సాహితి తదితరులతో కేంద్ర పథకాల అమలు తీరుపై ఆరాతీసి ఎక్కడా ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటం లేకపోవడంపై వారిని ప్రశ్నించి అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళా మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మిప్రసన్న, కర్నాటక రాష్ట్ర ఉపాధ్యక్షులు శివకృష్ణ మీడియాతో మాట్లాడుతూ 28, 29 తేదీలు రెండు రోజులపాటు ప్రవాస్ కార్యక్రమం చేపట్టి కేంద్ర నిధులతో నడుస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వాసుపత్రులను సందర్శించి రైతులు, డ్వాక్రా సంఘాలు, చిరు వ్యాపారులు, ఆశవర్కర్లను పలుకరించి మిగతా 4లో..

# మహిళా సాధికారికతకు కృషి చేస్తున్న ఘనత సీఎం జగన్‌దే

**- జగనన్న సురక్ష ద్వారా 63,600 మందికి ఉచితంగా ప్రభుత్వ సేవలు - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెకటరామిరెడ్డి**



సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, జులై 28 ప్రభాతవార్త**

రాష్ట్రంలో మహిళా సాధికారితకు కృషి చేస్తూ ఆచరణలో వాటిని అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అర్బన్ నియోజకవర్గప రిధిలోని వైవిఆర్ పంక్షన్ హాల్ అనంతపురం రూరల్ సచివాలయం-2 లలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో లబ్దిదారులకు 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఇంటిలోని అర్హులందరికీ మేలు చేయాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పం అన్నారు. అందులోభాగంగా లబ్దిదారులను జల్లెడ పట్టి మరీ ఏ ఒక్కరికీ సంక్షేమ పథకాలు దూరం కాకూడదన్న భావనతో జగనన్న సురక్ష పథకం ద్వారా ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో అనంతపురం నియోజకవర్గ పరిధిలో 63,600 మందికి పైగా లబ్దిదారులకు ఉచితంగా సేవలు అందించడం జరిగిందన్నారు. ఇంకా ఎవరైన జగనన్న సురక్ష సేవలు పొందకుంటే ఈ నెల 31 వరకు 11 రకాల సేవలను ఉచితంగా పొందవచ్చునని సూచించారు. జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా మిగతా 4లో..

# లక్ష ఓట్ల మెజారిటే లక్ష్యంతో పనిచేయాలి

**- పార్టీ కార్యక్రమాల్లో నిజాయతీపరులకే తగిన గుర్తింపు - గోనుగుంట్ల సూర్యనారాయణ పిలుపు**



కార్యకర్తలతో మాట్లాడుతున్న గోనుగుంట్ల సూర్యనారాయణ

**ధర్మవరం టౌన్, జూలై 28 ప్రభాతవార్త**

వచ్చే ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజారిటీ సాధనే లక్ష్యంగా పనిచేయాలని మాజీ ఎంఎల్ఏ గోనుగుంట్ల సూర్యనారాయణ సూచించారు. పార్టీ పిలుపుమేరకు నిర్వహించే కార్యక్రమాల్లో చిత్తశుద్ధితో పాటు నిజాయతీగా పనిచేసే వారికే తగిన గుర్తింపు ఉంటుందని ఆయన తెలిపారు. శుక్రవారం తన వ్యక్తిగత కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో మాట్లాడారు. ఓటరు జాబితాలోని తప్పులను బిఎల్ఓలు విచారిస్తున్న సందర్భంగా పార్టీ కార్యకర్తలు విధిగా పాల్గొనాలని సూచించినట్లు తెలిపారు. దొంగ ఓట్లను తొలగింపు, డబల్ ఓట్లను తొలగించడంతో పాటు కొత్తఓటర్లను చేర్పించడం చేయాలని తాను ఆదేశించినట్లు గుర్తుచేశారు. ఇందులో కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. తాను ధర్మవరం వచ్చినప్పుడు కొందరు విధిగా హాజరవుతున్నారని, అయితే పార్టీ అప్పగించిన పనులపట్ల మాత్రం నిజాయతీ కనపరచలేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. అలాంటి వారు ఎవరోకూడా తనకు తెలుసన్నారు. అప్పగించిన పనులను సక్రమంగా చేస్తున్నారా లేదా అని పరిశీలించేందుకు రహస్య టీం పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ షాడ్ టీం ద్వారా పనిదొంగలను మిగతా 4లో..

# లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందుల లేకుండా చర్యలు

**-జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు**



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయిజిల్లా, జులై 28, ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లాలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలను దృష్టిలో ఉంచుకొని లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సూచించారు. శుక్రవారం రాష్ట్రంలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల నదుల్లో నీటి ప్రవాహం, సహాయ, పునరావాస కార్యక్రమాలపై ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన సమీక్షా సమావేశంలో శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్.పి. ఎస్.వి.మాధవ రెడ్డి, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్ఓ కొండయ్య సంబంధిత అధికారులు పాల్గొన్నారు. వీడియోకాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, త్రాగునీటి పైప్‌లైన్‌లు, రక్షిత మంచి నీటి పథకాల్లో నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### ఓటరు మార్పులు,చేర్పులపై రాష్ట్ర ఎన్నికల అధికారి సమీక్ష

ఓటరులిస్టుకు సంబంధించి మార్పులు చేర్పులపై శుక్రవారం రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, డిఆర్ఓ కొండయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు వంద శాతం పారదర్శకంగా నిర్వహించాలన్నారు. క్లైమ్‌లకు సంబంధించి వచ్చే దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, మరణించిన వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలన్నారు. జిల్లాలో స్వచ్ఛమైన తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేసేందుకు సిబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం, కదిరి, పుట్టపర్తి ఆర్‌డిఓలు తిప్పేనాయక్, రాఘవేంద్ర, భాగ్యరేఖ, మడకశిర నియోజవకర్గ సహ ఎన్నికల అధికారి చెన్నయ్య, హిందూపురం తహశీల్దార్, పెనుకొండ ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టుచీరల తయారీదారులకు అండగా ఉంటాం

**- వైసిపి ఇన్‌చార్జ్ దీపికావేణు హామి**



దీపికావేణులను సత్కరిస్తున్న డిసి ఆనంద్‌బాబు

**హిందూపురం, జూలై 28 ప్రభాతవార్త**

పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లిలో ప్రముఖ శిల్క్‌శారీస్ వ్యాపారి డిసి ఆనంద్‌బాబు నివాసానికి శుక్రవారం సాయంత్రం మర్యాదపూర్వక భేటీలో భాగంగా వైసిపి హిందూపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపికావేణు విచ్చేశారు. వారితో పాటు పెనుకొండ మాజీ సమన్వయకర్త బాబురెడ్డి, కొల్లకుంట ఆనంద్‌రెడ్డి, కొటిపి హనుమంతరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా దీపికావేణులను డిసి ఆనంద్ దంపతులు కుమారుడు అర్జున్, కుమార్తె తుషారా ఘనంగా సత్కరించారు. తేనేటి విందు అనంతరం అక్కడికి వచ్చిన పట్టుచీరల తయారీదారులు, కార్మికులతో వేణురెడ్డి మాట్లాడుతూ హిందూపురం ప్రాంతంలో ముద్దిరెడ్డిపల్లి పట్టుచీరల తయారీకి ఎంతో పేరు పొందిందని ఈ రంగంపై వేలాది కుటుంబాలు ఆధారపడ్డాయన్నారు. ప్రధానంగా తొగటవీరక్షత్రియులతో పాటు ఈ రంగంపై ఆధారపడిన వారందరికి ఎలాంటి సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తీసుకరావాలని వాటి పరిష్కారానికి ఎల్లప్పుడు తాము సిద్ధంగా వుంటామని హామి ఇచ్చారు. రాబోయే రోజుల్లో వైసిపికి ఓటు వేసి అండగా మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శిల్క్ వ్యాపారులు సంజీవులు, రామకృష్ణ, ఆదెప్ప, కౌన్సిలర్ రామచంద్ర, అనిల్, సిపిసి సాధిక్, సింగిరెడ్డిపల్లి చంద్ర, హరి, పాల్గొన్నారు.



బాబురెడ్డితో డిసి ఆనంద్, అర్జున్

# తేదేపాతోనే రాష్ట్ర అభివృద్ధి.. టీడీపీ సీనియర్ నేత పిజెఆర్

**- ఇంటింటికీ హారతులు.. శాలువా పూలమాలతో సన్మానాలు- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పిజెఆర్‌కి బ్రహ్మరథం పట్టిన గ్రామ ప్రజలు**

**అనంతపురం, జులై 28 ప్రభాతవార్త బ్యూరో**

తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి అవుతుందని గుంతకల్లు నియోజకవర్గానికి చెందిన పిజెఆర్ సోషల్‌సర్వీస్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగుదేశ పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. గుత్తి మండల రాజాపురం గ్రామంలో శుక్రవారం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి విచ్చేసిన పెరుమాళ్ల జీవానందరెడ్డిని పూల వర్షంకురిపిస్తూ గజమాలతో గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఇంటింటికీ హారతులు పట్టి శాలువా పూలమాలతో గనంగా సత్కరించారు. మన జీవానందరెడ్డి మన గుంతకల్లు అని టీషర్టు ఏర్పాటు చేసి యువత స్వాగతం పలికారు. జీవానందరెడ్డి చేస్తున్న సేవలకు గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పెరుమాళ్ల జీవానందరెడ్డి జీవానందరెడ్డి ఇంఇంటికీ తిరిగి తెలుగుదేశం పార్టీ ఇస్తున్న హామీల గురించి ప్రజలకు వివరించారు. మహాశక్తి 18 ఏళ్లు నిండిన స్త్రీకి ఆడబిడ్డ నీది కింద నెలకు 1500 రూపాయలు తల్లి వందనం పథకం కింద మిగతా 4లో..



ప్రజలకు మేనిఫెస్టోను వివరిస్తున్న జీవానందరెడ్డి

# ఘనంగా ఎస్కేయూ అవిర్భావ దినోత్సవ వేడుకలు

**- ప్రతి విద్యార్థికి ఉన్నత లక్ష్యం అవసరం డిఐజి అమ్మిరెడ్డి**

**- హాజరైన రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి**

**- అలరించాన సాంస్కృతిక కార్యక్రమాలు**

**ఎస్కేయూ,జూలై 28,ప్రభాతవార్త**

ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యం ఏర్పరుచుకోని,వాటి సాధనకు కృషి చేయిలని అనంతపురం డిఐజి అమ్మిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ ఆవిర్బావ దినోత్సవ వేడుకల్లో భాగంగా స్పోర్ట్స్ డే లో బహుమతులు గేలుచుకున్న, విద్యార్థులకు, ఫాకల్టీకి బహుమతులు ప్రధానం చేయడానికి ముఖ్య అతిదిగా డిఐజి అమ్మి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లివండ్రుల ఆశయాలను నెరవేర్చడానికి విద్యార్థులు కృషి చేయాలని, అందుకు నిరంతర సాధన,కష్టపడి చదవాలన్నారు. ప్రస్తుత పోటి ప్రపంచంలో మిగతా 4లో..





04ATP28_04ATP28.qxd 28-07-2023 PM 11:47 Page 1



## మాతృ శిశు మరణాలను నియంత్రించాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి


హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, జూలై 28 ప్రభాతవార్త

జిల్లాలో మాతృ, శిశు మరణాలు జరగకుండా నియంత్రిం చేందుకు అవసరమైన పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో ఏప్రిల్, మే, జూన్ నెలల్లో జరిగిన మాతృ, శిశు మరణాలపై వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది ఏప్రిల్ నుండి జూన్ నెల వరకు జిల్లాలో 2 మాతృ మరణాలు, 2 శిశు మరణాలు సంభవించాయన్నారు. ఇందులో పుట్లూరు మండలం సంజీవ పు రం గ్రామానికి చెందిన శ్రీనివాసులు భార్య మనిలక్ష్మి మరణంపై పూర్తిస్థాయి పరిశీలన చేసి రిపోర్టు అందించాలన్నారు. ఆయా పిహెచ్‌సిల పరిధిలో హైరిస్క్ ప్రెగ్నెన్సీ వున్న వారిని గుర్తించడం లేదని, హైరిస్క్ వున్న వారిని గుర్తించాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష ం వుండరాదన్నారు. క్షేత్రస్థాయిలో ఏఎన్ఎం , ఆశావర్కర్లు, మెడికల్ అధికారులు సమన్వయం చేసుకుని పని చేయాల న్నారు. పిహెచ్‌సి, పిహెచ్ఇలల్లో సమావేశం నిర్వహించినప్పుడు ఏఎన్ఎం లు, ఆశావర్కర్లకు అవగాహన కల్పించాలన్నారు. హైరిస్క్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం వుండరాదన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలతో సమావేశాలు పెట్టుకుని మరణాలు సంభవిం చకుండా సీరియస్‌గా తెలియచేయాలన్నారు. మాతృ; శిశు మరణాలు తగ్గించడం చేయాలని, మరణాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వస్తున్న హైరిస్క్ గర్భవతులను పరీక్షించి వారికి నాణ్యమైన వైద్యసేవలు అందించాలన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఒ డాక్టర్ యుగంధర్, జిజి హెచ్ సూపరింటెండెంట్ శంషాద్‌బేగం, డిఎస్ఒ సుజాత, ఎస్ఒ మారు తీప్రసాద్, మెడికల్ ఆఫీసర్లు, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు, వైఎస్ఆర్, స్నేహలత, సవేరా, గాయత్రి ఆసుపత్రులు యాజమాన్యం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చాం ఆశీర్వదించండి - ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి


ఎమ్మెల్యే దుద్దుకుంటకు ఘనస్వాగతం పలుకుతున్న దృశ్యం


వృద్ధునితో దుద్దుకుంట ఆత్మీయ పలకరింపు

పుట్టపర్తి, జూలై 28, ప్రభాతవార్త

ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చామని మరో మారు ఆశీర్వదిం చాలని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ప్రజల్ని కోరారు. శుక్రవారం నాడు పుట్టపర్తి మున్సి పాలిటీ పరిధిలోని ఎనుములపల్లి 12,14 వార్డుల లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు వైసిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు అభిమానులు పెద్ద ఎత్తున అయనకు ఘన స్వాగతంపలికారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రతులను అందజేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన నవరత్నాల హామీలను నెరవేర్చి సగర్వంగా మీ ముందుకు వచ్చామన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మో హన్ రెడ్డి, ప్రజా సంక్షేమమే పరమా వధిగా అహారహరం పని చేస్తున్నారని, నాడు రాజన్న రాజ్యంలో నేడు జగన్న రాజ ్యంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నార న్నారు. ప్రజలనుండి వస్తున్న స్పందన అందుకు నిదర్శనమని, జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు ఉన్న చిన్న పాటి సమస్యలను కూడా పూర్తిగా నెరవేర్చడం జరుగుతోందన్నారు. ప్రజలకు జరిగిన మేలును దృష్టిలో ఉంచు కొని మరొక్క మారు తమను ఆశీర్వదించాలని పేరుపేరునా కోరారు. ప్రజలతో మమేకమై సమస్యలను అడగి తెలుసుకోవడంతో పాటు సంబంధిత అధికారులను వాటిని వెంటనే పరిష్కరించాల్సి ందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎనుముపల్లి గ్రామంలోని వైసిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజల కోసం నిరంతరం శ్రమించే ప్రజా నాయకులు వైఎస్ జగన్

### - కనివిని ఎరుగని రీతిలో సంక్షేమ పథకాలు - గతంలో ఏనాడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు - 200వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే పివి.సిద్దారెడ్డి


సంక్షేమ కరపత్రికలను అందజేస్తున్న ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

కదిరి, జూలై 28 ప్రభాతవార్త

ప్రజల కోసం నిరంతరం శ్రమించే ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రూరల్ మండల పరిధిలోని పట్నం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం 200 రోజులు పూర్తి అయిన సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే డా. పివి.సిద్దారెడ్డి కేక్ కట్ చేసి పంచి పెట్టి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో పర్యటిస్తూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ముద్రించిన సంక్షేమ కరపత్రికలను లబ్దిదారు లకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. వైకా పా అధికారం చేపట్టిన తర్వాత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కని విని ఎరుగని రీతిలో సంక్షేమ పథకాలు అమలు పరిచిన ఘనత ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఒకవైపు సంక్షేమం, మరో వైపు అభివృద్ది కార్యక్రమాలు చేపడుతూ ముందుకు వెళ్తున్నామన్నారు. గ్రామ/ వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి వాలెంటీర్ల వ్యవస్థ ద్వారా నేరు గా లబ్దిదారులకు సంక్షేమ పథకాలను అందజేస్తున్నామన్నారు. గ్రామ పంచా యితీ పరిధిలో సచివాలయ, ఆర్‌బికె హెల్త్ సెంటర్ల నూతన భవనాలను నిర్మించామన్నారు. గ్రామంలోనే ప్రభుత్వ పాలన తీసుకొచ్చిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సచివాలయ ఉద్యోగులు, గ్రామలోనే విధులు నిర్వహిస్తూ ఎప్పటి కప్పుడు ప్రజా సమస్యలను పరిష్కరి స్తున్నారని తెలిపారు. నియోజక వర్గంలోని మారుమూల గ్రామలకు సైతం రోడ్లునిర్మాణాలుచేపట్టిన ఘనత ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ మరో రెండు అడుగులు ముందుకు వేసి పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు, అభివృద్ది కార్యక్రమాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్నారన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే గ్రామంలోకి రాగానే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతంపలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెచ్ఎల్‌సీకు 500 క్యూసెక్కుల నీరు విడుదల..!

### - రెండు రోజుల్లో నీరు సరిహద్దుకు చేరుకునే అవకాశం - తుంగభద్ర డ్యాంలో 59 టీఎంసీలకు చేరిన నీటిమట్టం - డ్యాంకు లక్ష క్యూసెక్కులకుపైనే కొనసాగుతున్న ఇన్‌ఫ్లో


కాలువకు నీరు విడుదలవుతున్న దృశ్యం

ఉరవకొండ, జూలై 28 ప్రభాతవార్త

హెచ్ఎల్‌సీకు (హైలెవ్ కెనాల్) కర్నాటకలోని తుంగభద్ర జలాశయం నుంచి శుక్రవారం నీటిని విడుదల చేశారు. డ్యాం పూర్తీ నీటి సామర్థ్యం 105.788 టీఎంసీలు కాగా ప్రస్తుతం డ్యాంలో 59 టీఎంసీల నీరు ఉండటంతో హెచ్ఎల్‌సీ ఎస్ఈ శ్రీకాంత్‌రెడ్డి సమక్షంలో డ్యాం అధికారులు పూజా కార్యక్రమాల అనంతరం కాలువకు 500 క్యూసెక్కుల మేర నీటిని విడుదల చేశారు. టీబీ డ్యాం ఎగువ ప్రాంతాలైన శివమొగ్గ, ఆగుంబె, తీర్థహల్లి, హారాళ్లు, కడూరు, హొసనగర, సాగర ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండగా డ్యాంకు శుక్ర వారం రోజుకు 1.12 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. జూలై 1వ తేదీ నాటికి డ్యాంలో కేవలం 3.092 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ వుండటంతో సర్వత్రా ఆందోళన నెలకొనగా ఈ ఏడాది హెచ్ఎల్‌సీకు నీటి విడుదలపై స్పష్టత కరువైంది. డ్యాంలో నీటిమట్టం కనీసం 35 టీఎంసీలకు చేరుకు ంటేతప్ప ఏమీ చేయలేమని అధికారులు తేల్చి చెప్పారు. ఈక్రమంలోనే 11వ తేదీ నుండి ఎగువ ప్రాంతంలో వర్షాలు కురిసి డ్యాంకు ఇన్‌ఫ్లో పెరుగుతూ వచ్చింది. ప్రస్తుత మున్న లక్ష క్యూసె క్కులపైన ఇన్‌ఫ్లో తగ్గకుండా ఇలాగే కొనసాగితే మరో వారం రోజుల్లోపే డ్యాం పూర్తిగా నిండుతుందని సమాచారం. గత ఏడాది కాలువకు జూలై 12న నీటిని విడుదల చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కాలువకు విడు దల చేసిన నీ రు మరో రెం డు రోజుల్లో జిల్లా సరిహ ద్దుకు చేరుకుంటుందని హెచ్ఎల్‌సీ డీఈఈ మద్దిలేటి 'ప్రభాతవార్త'కు తెలిపారు.

2
3
4

## పిల్లలకు విలువలతో కూడిన విద్య అదించాలి

### జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు



కార్యక్రమంలో పాల్గొన్న ఎస్‌పి, తదితరులు

అనంతపురం, జులై 28 ప్రభాతవార్త ప్రతినిధి

పిల్లలకు విలువలతో కూడిన విద్యను అందించాలని జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు తెలి పారు. శుక్రవారం పోలీసు రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూల్‌లో పేరెంట్స్ వెరిఫికేషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ మాట్లాడుతూ పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందించాలని అన్నారు. సహజ సిద్ధంగా పిల్లలకు ఆటపాటల తో విద్యను నేర్పించాలని అన్నారు. పిల్లలలో దాగున్న క్రియేటివిటి తల్లిదండ్రులు గమనించి వెలికితీసఉత్తూ ఉండా లని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ పిల్లలలో మరింత ఉత్సా హం పెంచాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో బెంగుళూరు క్రీడో ఏజెన్సీ మేనేజరు నందిని, అదనపు ఎస్పీ ఆర్.వి జయ భాస్కర్‌రెడ్డి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ అధ్యక్షులు సాకే త్రిలోకనాథ్, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ రాజశేఖరరెడ్డి, ప్రైమరీ స్కూల్ కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, స్కూల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే


ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే

గుడిబండ, జులై 28 ప్రభాతవార్త

గుడిబండ మండల పరిధి లోని కురుబరపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్ఏ తిప్పే స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి వైకాపా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. అలాగే ఆయన మాట్లాడుతూ.. ప్రతి లబ్దిదారుడికి సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచు జగదాంబ కిష్టప్ప, రాష్ట్ర వక్కలిగ కార్పోరేషన్ చైర్మన్ నళిని, ఎంపిడిఓ రామారావు, జడ్పిటిసి భూతరాజు, మండల సచివాలయ కన్వీనర్ శివకు మార్, సింగల్ విండో అధ్యక్షులు చంద్రశేఖర్, సర్పంచులు ఎంజారేగౌడ్, రంగస్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షులు రమేష్, నాయకులు జవనడుకు గిరిధర్, సిసిగిరి నాగప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంద్ తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి జగన్మాయ కమ్మేసింది..!


వైద్య సేవలు, కేంద్ర పథకాల అమలుపై వైద్యు లతో మాట్లాడుతున్న మహిళా మోర్చ నాయకులు


మీడియాతో మాట్లాడుతున్న మహిళా మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీప్రసన్న దృశ్యం


చిన్నముష్టూరు గ్రామంలో రైతులతో బీజేపీ మహిళా మోర్చ నాయకులు

**( మొదటి పేజీ తరువాయి )** కేంద్ర ప్రభుత్వ పనితీరుపై ఆరాతీసి వాటివల్ల కలుగుతున్న ప్రయోజనాలను తెలుసుకొంటున్నామన్నారు. రాష్ట్రంలో స్టిక్కర్ల ప్రభుత్వం నడుస్తోందని ఎద్దేవా చేసిన వారు కేంద్రం నిధులిచ్చే పథకాలకు కూడా జగన్ తన ఫోటో పెట్టుకొని ప్రధాని మోడీ ఫోటో ఎక్కడా లేకుండా చేస్తున్నరన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదని నిత్యం ఏదో ఒకచోట దాడులు, అఘాయిత్యాలు జరుగుతునే ఉన్నాయన్నారు. జగన్ తన క్యాంపు కార్యాలయానికి కూతవేటు దూరంలోనే మహిళలపై దాడులు జరిగినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఎద్దేవా చేశారు. అర్భాటంగా తీసు కొచ్చిన దిశ యాప్‌వల్ల ఇప్పటివరకు ఎలాంటి ప్రయోజనం చేకూరిందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. షీ టీమ్ కార్యాలయాలు షల్టర్ కేంద్రాలుగా మాత్రమే పని చేస్తున్నాయిగాని ఒరిగిందేమీ లేదన్నారు. నేనున్నాను..నేను విన్నాను అనే జగన్ ఏ సమస్యను పరిష్కరించడంలేదన్నారు. మహిళా సంక్షేమ వసతి గృహాల్లో సైతం పురుషులను కొనసాగిస్తున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆదిలక్ష్మి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సూర్యప్రకాష్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ బాలకృష్ణ, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు చౌహాన్ రంజిత్‌నాయక్, సీనియర్ నాయకులు కె.లాలెప్ప, మాదినేని లక్ష్మినారాయణ, మండల అధ్యక్షులు మాలపాటి హరిప్రసాద్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారికతకు కృషి చేస్తున్న ఘనత సీఎం జగన్‌దే

**( మొదటి పేజీ తరువాయి )** ముగిసిన సందర్భంగా ఏర్పాటుచేసిన కేక్‌ను ఎమ్మెల్యే చేతులు మీదుగాకట్ చేసి ప్రజా ప్రతినిధులు, నాయకులకు తినిపించారు. అదే విధంగా అనంతపురం రూరల్ సచివాలయం-2 ప్రాంగ ణంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లీనిక్‌ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతులు మీదుగాప్రారంభించారు.

ఆయా కార్యక్రమాల్లో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, మాజీ మేయర్ రాగే పరుశురామ్, వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి, వైసీపీ నగర విభా గం అధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు కృష్ణ వేణి, జేసిఎస్ కన్వీనర్లు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, లక్ష్మన్న, కార్పోరేటర్లు శ్రీ నివాసులు, మునిశేఖర్, దుర్గాదేవి, రాజేష్, చంద్రమోహన్‌రెడ్డి, శేఖర్‌బాబు, సుమతి, జయలలితదేవి, సంపంగి రామాంజినేయులు, కమల్ భూషణ్, ఇషాక్, బాబాఫక్రుద్దీన్, రహంతుల్లా, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లాబేగ్, జడ్పిటిసి జూటూరు చంద్ర, సర్పంచు ఉదయ్, ఉప సర్పంచు సుమిత్ర, ఎంపిటిసి ఆశాజ్యోతి, వైసీపీ నాయకులు నాగార్జునరెడ్డి, చంద్ర శేఖర్, సుధాకర్‌రెడ్డి, రామచంద్ర, గంగాద్రి, బంగి సుదర్శన్, రాహుల్, రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలను నివారించాలి

### - జిల్లాలో గుర్తించిన 39 బ్లాక్ స్పాట్‌లను రోడ్డు ప్రమాద రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి


వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా ఎస్‌పి శ్రీనివాసరావు, డిటి వీర్రాజు

అనంతపురం కలెక్టరేట్, జూలై 28 ప్రభాతవార్త

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టర్‌లోని రెవెన్యూ భవనంలో నిర్వహించిన జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా ఎస్‌పి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు గుర్తించిన 39 బ్యాక్‌స్పాట్‌లను రోడ్డు భద్రతాపరంగా రోడ్డు ప్రమాద రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గుర్తించిన బ్లాక్‌స్పాట్‌ల వద్ద ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడా లన్నారు. జిల్లాల్లోని కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. హెల్మెట్ ధరించడం, అతివే గం నివారించడం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించా లన్నారు. ఈ విషయంలో ఎన్‌జిఒలు చురుగ్గా పనిచే యాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు మోటర్‌సైకిల్‌పై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించా లన్నారు. హెల్మెట్ ధరించిన ప్రభుత్వ ఉద్యోగులపై కేసులు వ్రాయాలని పోలీసు, రవాణా అధికారులను ఆదేశించారు. ఎన్‌జిఒలు భవిష్యత్తులో ఎక్కడ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారనే వివరాలను తెలియచే యాలన్నారు. ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా ఎస్‌పి శ్రీనివాస రావు మాట్లా డుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని, రోడ్డు ప్రమా దాలు ఎలా తగ్గించాలి అనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. 2021 జూన్ నెలలో కన్నా 2023 జూన్ నెలలో ఎక్కువ ప్రమాదాలు జరిగాయని ప్రమా దాల నివార ణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కువ ప్రమా దాలు జరిగే ప్రాంతాలను బ్లాక్‌స్పాట్‌గా గుర్తించాలన్నారు. జిల్లాలో పరిశ్రమల పరిధిలోని బ్లాక్‌స్పాట్ల వద్ద సూచికబోర్డులను ఏర్పాటు చేయాలని, లైటింగ్ ఏర్పాటు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, ప్రమాదాలు జరగ కుండా నివారించాలని, జిల్లాలోని పరిశ్రమలు ప్రమాదాల నివారణకు సహకరి ంచాలన్నారు. రోడ్డు భద్రతపై జిల్లాల్లోని ఆయా మండలాల పరిధిలోని ఇళ్లకు కరపత్రాలను అతికించాలన్నారు. రోడ్డు సేఫ్టీయాప్‌ను ఉపయోగిస్తే ఎక్కడెక్కడ బ్లాక్‌స్పాట్‌లు వున్నాయి అనేది తెలుస్తుందని, దానిని అందరూ ఉపయో గించాలన్నారు. ఈ సందర్భంగా ఎన్ఐసి అభివృద్ది చేసిన ఐరాడ్ యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఉప రవాణా కమీషనర్ వీర్రాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యుగంధర్, పిఆర్ ఎస్ఇ భాగ్యరాజ్, జిజిహెచ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, పబ్లిక్ హెల్త్ ఇఇ సతీష్‌రెడ్డి, ఏపిఎస్ఆర్టీసి అధికారి రమేష్‌బాబు, ఎన్‌హెచ్‌డిఇఇలు గిడ్డయ్య, ఆర్‌సి రెడ్డి, ఆర్అండ్‌బి ఎస్ఇ, డిసిహెచ్ఎస్, పోలీసు, రవాణాశాఖ అధికా రులు, ఎన్‌జిఒలు, వివిధ కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష ఓట్ల మెజారిటీ లక్ష్యంతో పనిచేయాలి


బాదిత కుటుంబాలకు ఆర్థిక సాయం చేస్తున్న గోనుగుంట్ల

**( మొదటి పేజీ తరువాయి )** కనిపెడతామన్నారు. తనకు కనపడాలన్న ఉద్దేశంతో ధర్మవరం రాకపోయినా పరవాలేదని, పార్టీ పనుల్లో మాత్రం శ్రద్ద చూపాలని ఆ యన కోరారు. అలాంటి వారికి పార్టీలో అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. గ్రామాలు, వార్డుల్లో పర్యటించి ఆగస్టు 10 నాటికి సర్వే పూర్తీ చేయాలని ఆయన సూచించారు. 12 నుండి ఓటరు జాబితా సర్వేపై సమీక్షలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. గతంలోనే అనుకున్నట్లు 50 ఇళ్ళకు ఒక ప్రజా సేవకున్ని నియమించేందుకు కూడా చర్యలు తీసుకోవాలన్నారు. డిసెంబర్ నెలలో ముందస్తు ఎన్నికలు ఉంటాయని ఆయన జోస్యం చెప్పారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని కార్యకర్తలు కష్టించి పనిచేయాలని ఆయన కోరారు. కేవలం 4 నెలలు కష్టపడితే తాను 20 సంవత్సరాల పాటు పనిచేస్తానని ఆయన బరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సుదర్శనరెడ్డి, డిష్ రాజు, అరవిందరెడ్డి, తుంపర్తి పరమేష్, వీరనారప్ప, నరేంద్రరెడ్డితో పాటు పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మృతుల కుటుంబాలకు పరామర్శ - ఆర్థిక సాయం :** పట్టణంలో అనారోగ్యంతో మరణించిన ఇద్దరి కుటుంబాలను గోనుగుంట్ల సూర్య నారాయణ పరామర్శించారు. 28వ వార్డుకు చెందిన శ్రీనివాసులు భార్య లక్ష్మీదేవి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యు లను పరామర్శించారు. లక్షిదే వి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునే లక్ష్యంతో ఆయన రూ. 15 వేలు నగదును మృతురాలి భర్త శ్రీనివా సులకు అందజేశారు. 27వ వార్డుకు చెందిన శంకర ఓబిలేసు గుండెపోటుతో మరణించిన విషయం తెలుసు కున్న గోనుగుంట్ల వారి ఇంటికి వెళ్ళి కుటుంబాన్ని ఓదార్చా రు. శంకర ఓబిలేసు చిత్రపటా నికి పూలమాల వేసి శ్రద్దాంజలి ఘటించారు. ఈ సందర్భ ంగా ఆ కుటుంబానికి రూ.25 వేలు ఆర్థిక సాయం అందజే శారు. భవిష్యత్తులో కూడా ఈ కుటుంబాలకు తనను ండి అండదండలు ఉంటాయని బరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా బాదిత కుటుంబ సభ్యులు గోనుగుంట్లకు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగ ఎస్కేయూ అవిర్భావ దినోత్సవ వేడుకలు









ఎస్కేయూలో సాంస్కృతిక కార్యక్రమాల దృశ్యం

**( మొదటి పేజీ తరువాయి )** నెగ్గుకు రావాలంటే,కాలంతో పోటీ పడి చదవాలన్నారు.వైస్‌ఛాన్స్ లర్ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమానికి యూనివర్సిటి కట్టుబడి ఉందని,యూనివర్సిటీ అభి వృద్ధే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని పేర్కొన్నారు.అనంతరం టీచింగ్, నాన్ టీచింగ్ విద్యార్థులకు బహుమతులు ప్రాధానం చేశారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మయ్య,ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కృష్ణకు మారి,ప్రొఫెసర్ శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.ఎస్కేయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు భువన విజయం ఆడిటోరియంలో ఘనంగా నిర్వహిం చారు.రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజర య్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా విలువైనదని,ఒక ప్రణాళిక ఏర్పారుచుకోని ఆ ప్రణాళిక ప్రకారం ము ందుకు సాగాన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృత కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో ఎస్కేయూ వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి,యోగివేమన కడప యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ చింతా సుధాకర్, రాయలసీవ యూనివర్సిటీఈ వైస్ ఛాన్సిలర్ ఆనంద రావు,జే ఎన్టీయూ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ రంగాజనార్ధన,యూపీఎస్సీ మాజి మెంబర్ వెంట్రామిరెడ్డి,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మయ్య,ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కృష్ణకుమారి, ప్రొఫెసర్లు, టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## తేదేపా తోనే రాష్ట్ర అభివృద్ది.. టీడీపీ సీనియర్ నేత పిజెఆర్




పెరుమాళ్ల జీవానందరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యాలు

**( మొదటి పేజీ తరువాయి )** మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికీ ఏడాదికి 15వేల రూపాయలు దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ, ఉచిత బస్సు ప్రయా ణం పథకం ద్వారా మహిళలందరికీ టికెట్లు లేని ప్రయా ణం, అన్నదాత ఈ అన్నదాత పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం యువగళం ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగులకు 20 లక్షలుద్యోగాలు, ప్రతి నిరుద్యోగికి యువగళం నిధి కింద నెలకు 3000 రూపాయలు, బిసిలకు రక్షణ బిసిలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాలుగా అండగా ఉంటారు. పూర్‌టు రిచ్ పేదలను సంపన్నులను చేసి ఐదేళ్లలో పేదల ఆదాయాన్ని రెట్టింపు చేస్తారు.

ఇంటింటికీ నీరు ఇంటింటికీ మంచినీరు పథకం కింద ప్రతి ఇంటికి ఉచితంగా కుళాయి కనెక్షన్‌ను ఇస్తారన్నారు. నారా చంద్రబా బునా యుదుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ప్రజలను కోరారు. చంద్ర బాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అరాచక (వైసీపీ) పాలనను తరిమికొట్టండి అభివృద్ధి పాలనకు బాటవెయ్యండి అని వైసీపీ పాలనలో ఆర్భాటమే తప్ప అభివృద్ధి జరగలేదన్నారు. పెట్రోల్, డీజిల్ నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. ఇసుక మాఫియా లిక్కర్ మాఫియా భూదందాలు, ఈ నాలుగు సంవత్స రాలలో ఎక్కువయ్యాయన్నారు. ఒక్క ఛాన్స్ అని ఏపిని సర్వనాశనం చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పూర్వ వైభవం రావాలంటే నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించు కోవాలని ప్రజలను కోరారు. అక్కడ ప్రజలు జీవానందరెడ్డితో మాట్లాడుతూ.. కరెంటు బిల్లు ప్రతి ఒక్కరికీ ఎక్కువగా వస్తోందని డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉందని వారి సమస్య తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజాపురం గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పిజెఆర్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.